# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

## Guest Lecture on

## BEING SAFE ! STRONG & FREE !




*Organised by:*
**WOMEN WELFARE CELL**
*Venue: Seminar Hall, MITS Campus, Madanapalle*
*Date(s) : 14 March, 2014*

***Report by Women welfare officer***

**An awareness programme for the girls' students and the women staff on the title "Being Safe! Strong! & Free!" Have happened and the Speaker for the event was Ms. Chaya Srivatsa. Students from II & III and IV B.Tech participated in this memorable Guest Lecture. The Students were much reciprocated to the lecture of the speaker. The speech was so lively. She insisted on the principles that girl students should follow to have a safe life. She further stressed on the titles body language, ethics towards parents as student. She spoke more in detail about the appropriate dressing behavior along with basic etiquette. The speaker's suggestion for girl students regarding the general etiquette elevated the spirits of the students. The students discussed regarding even about their personnel problems and received suggestions from her. The lady staffs also do enjoyed the session and understood their responsibility to teach such things for the students. The lady staff did also showed their interest in joining the forum – Guild for women Achievers which was founded by Ms. Chaya Srivatsa.**

**Finally I, women welfare Officer on behalf of women staff and the girls' students extend my sincere gratitude to the Principal for his extreme co-operation in arranging the necessary requirements for the conduct of the awareness programme. I take the opportunity to extend my sincere thanks to our beloved Secretary & correspondent for permitting to have this awareness programme.**

## MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

**Press Release**

### EENADU

# మహిళల్లో మానసిక పరిపక్వత పెరగాలి




కార్యక్రమంలో మాట్లాడుతున్న ఛాయాశ్రీవత్స

కురబలకోట, న్యూస్‌టుడే: మహిళల్లో మానసిక పరిపక్వత పెరగాలని బెంగళూరుకు చెందిన గిల్డ్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఛాయాశ్రీవత్స పేర్కొన్నారు శుక్రవారం మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో 'మహిళల స్వేచ్ఛ, భద్రత'పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాశ్చాత్య సంప్రదాయాలను అనుకరించడమే సమాజంలో అనర్థాలకు కారణమని అభిప్రాయపడ్డారు ఇతరుల నుంచి మంచిని గ్రహించి చెడును విస్మరించాలని హితబోధచేశారు ముఖ్యంగా మహిళల్లో వేషధారణ, నడవడిలో మార్పు రావాలన్నారు పాశ్చాత్య సంప్రదాయాలకు అనుగుణంగా మన వేషధారణ ఉండటంవల్లనే సమాజంలో తరచూ జరిగే నేరాలు, అత్యాచారాలకు ప్రధాన కారణమన్నారు మనిషిలోని పరిపక్వతను బట్టి నడవడి ఉంటుందన్నారు స్త్రీ పురుషుల మధ్య తారతమ్యాలు ఉండరాదన్నారు సరస్పరం సద్భావనతో ఉన్నప్పుడే ఎలాంటి దుష్ప్రభావాలకు తావుండదని వెల్లడించారు కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డీన్‌లు రాజారెడ్డి, రామన్, మహిళా సంక్షేమాధికారిణి కనిమొజి, ఎస్ఏఓ ప్రతిభ, అత్తర్ సమీనాఖాన్, శ్రీదేవి, ముత్తులక్ష్మి, నిత్య, హేమంత, నాగశ్వేత, పార్వతి తదితరులు పాల్గొన్నారు

### ANDHRA JYOTHY

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## గిల్డ్ సంస్థ అధ్యక్షురాలు ఛాయాశ్రీవత్స

**కురబలకోట:** మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తేనే అభివృద్ధి సాధ్యమని బెంగళూరుకు చెందిన గిల్డ్ సంస్థ అధ్యక్షురాలు ఛాయాశ్రీవత్స పేర్కొన్నారు. కురబలకోట మండలం అంగళ్లు వద్దనున్న మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థులకు మానసిక పరిపక్వత-మనోధైర్యం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలకు రక్షణ కరువైందని, మహిళలు భద్రతారహిత సమాజంలో తమను తాము ఎలా కాపాడుకోవాలనే అంశాలను వివరించారు. ముఖ్యంగా నేటి మహిళలు పాశ్చాత్య పద్ధతులను అలవాటు చేసుకోవడం వలనే అనేక అనర్థాలు జరుగుతున్నాయన్నారు. ఆధునిక పద్ధతుల నుంచి మంచిని అలవర్చుకుని చెడును విడనాడాలన్నారు. పురుషులు, మహిళలు పరస్పరం ఒక అవగాహనతో కలిసి ముందుకు సాగితే సమాజంలో ఆదర్శంగా జీవించవచ్చన్నారు. ప్రతి




సమావేశంలో మాట్లాడుతున్న గిల్డ్ సంస్థ వ్యవస్థాపకురాలు ఛాయాశ్రీవత్స

మహిళ కిరణ్‌బేడీని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగి ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రస్తుతం దేశంలో మహిళలపై ఎన్నో అఘాయిత్యాలు జరుగుతున్నాయని, వీటిని అరికట్టడానికి ప్రభుత్వం మరిన్ని కఠినమైన చట్టాలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసులురెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

### SAKSHI

# మహిళలకు మనోధైర్యం ఉండాలి

కురబలకోట, న్యూస్‌లైన్: నేటి మహిళలు మానసిక పరిపక్వతతో పాటు మనోధైర్యంతో ముందుకు సాగాలని బెంగళూరు గిల్డ్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు చాయాశ్రీవత్స పేర్కొన్నారు. మండలంలోని అంగళ్లు మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం సమాజంలో మహిళ పాత్ర అంశంపై జరిగిన కార్యక్రమంలో ఆమె మట్లాడుతూ నేటి మహిళలు స్ఫూర్తిదాయ




మాట్లాడుతున్న చాయాశ్రీవత్స

కంగా ఎదుగుతున్నారన్నారు. అయినా సమాజంలో పురుషాధిక్యత కొనసాగుతోందని తెలిపారు. మహిళలు పాశ్చాత్య పద్ధతులను అనుసరిస్తుండడంతో నిర్భయ వంటి ఘటనలు జరుగుతున్నాయని వివరించారు. వేషధారణ కూడా ఇలాంటి ఘటనలు జరగడానికి ఆస్కారం ఇస్తోందన్నారు. కిరణ్‌బేడిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. బయటకు వెళ్లే సందర్భాల్లో ఎక్కడకు వెళుతున్నది సన్నిహితులకు చెప్పి వెళ్లడం మంచిదన్నారు.